
ప్రశాంత్‌నగర్‌లో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, భక్తులు


కూకట్‌పల్లిలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


నిజాంపేట్ ప్రగతినగర్‌లో కల్యాణంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎన్‌ఎంసీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగ రాయప్రసాద్


కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూనగర్‌లో నల్లపోచమ్మ, ముక్తేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణంలో పాల్గొన్న కమిటీ సభ్యులు


గాజులరామారం ఎన్‌టీఆర్‌నగర్‌లో శ్రీరామనవమి వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి


ఆల్విన్‌కాలనీలో సీతారాముల కల్యాణంలో బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, నాయకులు


హైదర్‌నగర్ సెవెన్‌హిల్స్‌లో కల్యాణంలో పాల్గొని పూజలు చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


గోపన్‌పల్లి గ్రామం హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

కనులపండువగా సీతారాముల కల్యాణం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

జోన్‌బృందం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి)

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు భక్తజన సందోహం మధ్య బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించిన భక్తులు ఆనందంతో పరవసించిపోయారు. చలువ పందిళ్లతో ముస్తాబైన దేవాలయాల్లో వేలాది మంది భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో తెల్లవారుజాము నుంచే క్యూలో నిల్చొని సీతారాములను దర్శనం చేసుకున్నారు. మియాపూర్ మయూరినగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, అరబిందో కాలనీల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూజలు చేశారు. కూకట్‌పల్లి గ్రామంలోని పురాతన రామాలయంలో నిర్వహించిన కల్యాణానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించారు. నిజాంపేట ప్రగతినగర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదంగా అందజేశారు.


కుత్బుల్లాపూర్‌లో రాముడు, సీత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సతీష్, వెంకట్, కౌన్సిలర్ దేవేందర్


అయోధ్యనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్


కూకట్‌పల్లిలోని రామాలయంలో సీతారామచంద్రులను దర్శించుకొంటున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు


కూకట్‌పల్లి వీవీనగర్‌లో రాములోరి కల్యాణంలో కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు


మియాపూర్, ప్రగతిఎన్‌క్లేవ్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


గచ్చిబౌలి పరిధిలో పటాన్‌చెరువు కార్పొరేటర్ కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు


గాంధీనగర్‌లో జరిగిన సీతారాముల కల్యాణంలో రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్


వెంకట్‌రామ్‌రెడ్డినగర్ ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని సిద్ధివినాయక భ్రమరాంబిక మల్లికార్జున ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు


నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 14, 21వ డివిజన్లలోని ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి


కుత్బుల్లాపూర్‌లోని దూలపల్లి రామాలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు


సమావేశంలో మాట్లాడుతున్న మైనంపల్లి, అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి

మతం పేరిట రాజకీయాలు సరికాదు

- పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మైనంపల్లి

మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మతం పేరిట రాజకీయాలు మంచిది కాదని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను మళ్లీ చేయకుండా కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. అభ్యర్థి పట్నం సునీతారెడ్డితో కలిసి మల్కాజిగిరిలో పార్లమెంట్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని, సెక్రటేరియట్, యాదాద్రి దేవాలయం కట్టినంత మాత్రాన అభివృద్ధి అంటారా.. అని ప్రశ్నించారు. ఎంత ఖర్చుపెట్టాం.. ఎంత సంపాదించుకుందాం అన్నరీతిలో ప్రస్తుత రాజకీయాలు ఉన్నాయని, అలాంటి వాటికి కాంగ్రెస్ దూరమన్నారు. మల్కాజిగిరి నుంచి తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి హామీనిచ్చారు.

• నగరంలో తమిళభవన్

ఈ సమావేశంలో హైదరాబాద్ యునైటెడ్ తమిళ అసోసియేషన్ కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించింది. అసోసియేషన్ ప్రతినిధులు సాయికాంత్, వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం తమిళులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, నగరంలో తమిళభవన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కొలను హన్మంతరెడ్డి, వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, బండి రమేష్ పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభోత్సవంలో రామస్వామియాదవ్, సత్యసాయిసేవా సమితి సభ్యులు

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

రాయదుర్గం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వేసవి నేపథ్యంలో గచ్చిబౌలి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్డుపైన చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. దీనిని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ ప్రారంభించారు. డాక్టర్ బీసీ రామన్న, పి.రామారావు, దయాసాగర్, బి.లక్ష్మీనారాయణ, రాహుల్‌సాగర్, దీప్తి, ఉషారాణి, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ డివిజన్ జయనగర్‌కాలనీలో అన్నపూర్ణ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానికులకు, వాహనదారులకు మజ్జిగ అందజేశారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగ పడతాయని గాంధీ అన్నారు.

పాన్ నంబర్ యాడ్ చేయాలంటూ ఆన్‌లైన్ మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పాన్‌కార్డు నంబర్ యాడ్ చేయాలంటూ ఆన్‌లైన్‌లో ఓ వ్యక్తి డబ్బు దోచారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్‌లో నివాసం ఉండే ఎం.రాకేష్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల అతనికి ఏపీకేయాప్ వాట్సప్‌కు వచ్చింది. అది ఓపెన్ చేయగానే పాన్ నంబర్ యాడ్ చేయాలని సూచించింది. రాకేష్ పాన్ నంబర్ యాడ్ చేయగానే అతని అకౌంట్ నుంచి రూ.66,782 డెబిట్ అయ్యాయి. దీంతో సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. బుధవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


అభ్యర్థుల జాబితా వెల్లడిస్తున్న డా.విశారదన్ మహారాజ్

17 ఎంపీ స్థానాల్లో ధర్మ సమాజ్ పార్టీ పోటీ

- 14 మంది అభ్యర్థుల జాబితా విడుదల
- కంటోన్మెంట్ ఉప ఎన్నిక బరిలో నర్సింగ్‌రావు

బర్కత్‌పుర, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 17 ఎంపీ స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ వెల్లడించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గుండాటి నర్సింగ్‌రావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ తమ పార్టీ అభ్యర్థులకు చెప్పుల గుర్తు కేటాయించిందన్నారు. బుధవారం బర్కత్‌పురలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 14 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఆయన ప్రకటించారు. అగ్రవర్ణ పాలకులను చెప్పులతో గ్రామాల నుంచి తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఒకే కోవకు చెందినవని, ఆ పార్టీలను ఓడించేందుకే ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ అభ్యర్థిగా కొంగరి లింగస్వామి, సికింద్రాబాద్ - రాసాల వినోద్‌యాదవ్, చేవెళ్ల - తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, మెదక్ - అన్నెల లక్ష్మణ్, వరంగల్ - మేకల సుమన్, హైదరాబాద్ - గడ్డం హరీష్‌గౌడ్, నల్లగొండ - తలారి రాంబాబు, మహబూబాబాద్ - రవ్వ భద్రమ్మ, మహబూబ్‌నగర్ - గంట్లవెల్లి రాకేష్, మల్కాజిగిరి - బోయిన్ దుర్గాప్రసాద్ యాదవ్, కరీంనగర్ - చిలువేరు శ్రీకాంత్, నిజామాబాద్ - కండెల సుమన్, జహీరాబాద్ - టి.దేవశిఖామణి, ఆదిలాబాద్‌లో - పవార్ కృష్ణ పోటీ చేస్తారని ఆయన పేర్కొన్నార. మిగతా మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, అన్నెల లక్ష్మణ్, కేడల ప్రసాద్, హరీష్‌గౌడ్, రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులకు మహిళ ఆత్మహత్య

గాజులరామారం, ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన వ్యక్తి కట్నం కోసం భార్యను నిత్యం వేధించడంతో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సూరారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సూరారం లక్ష్మీనగర్‌కు చెందిన నర్సింహులు కూతురు పల్లవి(22) ఉప్పల్‌కు చెందిన అమర్ సాయితో కొన్ని రోజుల క్రితం వివాహం అయింది. వివాహ సమయంలో కట్నకానుకలు ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. కొన్ని రోజులు వీరి జీవితం సజావుగా సాగింది. తాగుడుకు బానిసైన అమర్‌సాయి తన భార్యను కట్నం తీసుకురావాలని వేధించడం, కొట్టడం చేసేవాడు. భర్త పెట్టే బాధలు భరించలేని పల్లవి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కుటుంబకలహాలతో పోలీస్ డ్రైవర్ ఆత్మహత్య

జీడిమెట్ల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్‌పీఓ డ్రైవర్‌గా పని చేస్తున్న ఓవ్యక్తి ఉరేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్‌లో నివాసముంటున్న గుంటి శ్రీనివాస్(35), భార్గవి భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాస్ మిలటరీలో పని చేసి నాలుగేళ్ల క్రితం రిటైర్డ్ అయ్యాడు. ప్రస్తుతం పోలీస్ డిపార్టుమెంట్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 17వతేదీ తెల్లవారుజామున భార్య, పిల్లలు గదిలో పడుకుని ఉండగా శ్రీనివాస్, వేరే గదిలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.


శ్రీనివాస్(ఫైల్)

బెల్టుషాపులపై ఎస్ఓటీ దాడులు

రూ.1.93 లక్షల విలువైన మద్యం స్వాధీనం

హైదరాబాద్ సిటీ/సనత్‌నగర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా మద్యం దుకాణాలు బంద్ కావడంతో బెల్టుషాపుల్లో విక్రయాలు జోరందుకున్నాయి. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని బెల్టుషాపులపై దాడులు నిర్వహించిన సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు రూ.1.93 లక్షల విలువైన 300 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు ఆర్‌సీపురం, చందానగర్ ప్రాంతాల్లో ఉన్న బెల్టుషాపులపై దాడులు చేశారు. కొల్లూరు, అత్తాపూర్, మోకిల పరిధిలోని బెల్టుషాపులపై రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడిచేశారు. పేట్‌బషీరాబాద్, అల్వాల్, సూరారం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని బెల్టుషాపులపై మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు దాడిచేశారు. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, సనత్‌నగర్, జీడిమెట్ల పరిధిలోని బెల్టుషాపులపై బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు.

బీజేపీ కేపీహెచ్‌బీ డివిజన్ కన్వీనర్‌గా గురుప్రసాద్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): బీజేపీ కేపీహెచ్‌బీ డివిజన్ కన్వీనర్‌గా మెడోల్యాండ్ నివాసి గురుప్రసాద్ బుధవారం నియమితులయ్యారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురుప్రసాద్‌ను సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, పద్మయ్య, సూర్యప్రకాశరావు, పాపయ్యగౌడ్, శ్రీకర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.


గురుప్రసాద్‌ను సత్కరిస్తున్న బీజేపీ నేతలు

అందుబాటులోకి మరిన్ని ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు

- 2024 డిసెంబర్ నాటికి వెయ్యి
- చర్యలు తీసుకుంటున్న అధికారులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో బస్సుల సంఖ్య పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మధ్య అందుబాటులోకి తెచ్చిన 23 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సుల్లో ఆక్యూపెన్సీ 80-90 శాతం నమోదవుతోంది. వీటికి ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో అదే తరహాలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 125-150 బస్సులను అందుబాటులోకి తెచ్చే దిశగా ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులకు దేశవ్యాప్తంగా డిమాండ్ నెలకొనడంతో బస్సుల రాకలో కొంత జాప్యం జరుగుతోందని ఆర్టీసీకి చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. మహాలక్ష్మి ప్రయాణంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. ఈ పథకానికి ముందు సిటీబస్సుల్లో రోజుకు ఐదు లక్షల మంది మహిళలు ప్రయాణాలు సాగిస్తే మహాలక్ష్మి పథకంతో రోజు వారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 11 లక్షలకు పెరిగింది. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు ఉన్న అవకాశాలపై టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక దృష్టి సారించిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. 2019కి ముందు గ్రేటర్‌జోన్‌లో ఆర్టీసీ 3,800 బస్సులు నడుపుతూ రోజుకు 33 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ప్రస్తుతం 2,661 బస్సులతో రోజుకు 21 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. 2024 డిసెంబర్ నాటికి 450 ఎలక్ట్రిక్ బస్సులు మరో 500కు పైగా డీజిల్ బస్సులను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు టీఎస్‌ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు పెంచుకుంటే డీజిల్ ఖర్చుల భారం తగ్గడంతోపాటు ఆదాయం పెరుగుతుందని ఆర్టీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

